నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




సూర్యాపేటకు చెందిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## ఎన్ని కుట్రలు చేసినా
# బీఆర్ఎస్‌దే గెలుపు

**అరాచక శక్తులను అడ్రస్ లేకుండా తరిమికొట్టాలి**

8లో..

**సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షం**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున్న బీఆర్ఎస్‌లో చేరిక**

కాంగ్రెస్, బీజేపీతోపాటు విపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు అని, ప్రజలంతా సీఎం కేసీఆర్‌వైపే ఉన్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం, ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెన్‌పహాడ్, చివ్వెంల మండలం ఐలాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరిగిందని, ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారని తెలిపారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 1



# ప్రతిభకు పెద్దపీట

GOVT JOBS

4లో..

**పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

**నిరుపేదల తలుపుతట్టిన ప్రభుత్వ ఉద్యోగాలు**

**సాధారణ కుటుంబాల నుంచి పెద్ద సంఖ్యలో ఎంపిక**

**పైరవీలు, డబ్బులకు గతంలో కొలువుల మేళాలు**

**హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కులం, మతం, డబ్బు, దస్కం, పైరవీలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభకే పెద్దపీట లభిస్తున్నది. అందుకు స్వరాష్ట్రంలో జరిగిన పలు ఉద్యోగాల నియామకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతిభ కనబర్చిన ఎంతో మందికి తుది ఫలితాల్లో సర్కార్ కొలువు తలుపుతట్టింది. సమైక్య పాలనలో పైరవీకారులు, డబ్బున్నోళ్లకే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు దక్కేవని నానుడి ఉండే. బీఆర్ఎస్ పాలనలో అలాంటి వాటికి తావు లేకపోవడంతో వివిధ విభాగాల్లో ఎంపికైన ఉద్యోగుల్లో అత్యధికులు సాధారణ కుటుంబాలకు చెందిన యువకులే ఉంటుండం విశేషం. దాంతో ఎవరి జోక్యం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్1(నమస్తే తెలంగాణ)

## రేపటి నుంచి నామినేషన్లు

**నియోజకవర్గాల వారీగా ఆర్‌ఓ కార్యాలయాల ఏర్పాటు**




6లో..

**ఎక్కడికక్కడే నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం**

**ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు**

**10వ తేదీ వరకు కొనసాగనున్న ప్రక్రియ**

**ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు.. బీ ఫామ్ అందజేత**



## కాంగ్రెస్‌లో
# టికెట్ల లొల్లి

### జిల్లాలో ఇంకా రెండు నియోజకవర్గాలకు
## ఖరారు కాని అభ్యర్థులు

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్తంగా మారింది. నాయకుల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎన్నికల వేళ వర్గపోరు తారాస్థాయికి చేరింది. నేనంటే.. నేను అని పోటీకి సై అంటున్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు టికెట్లు దక్కించుకోగా సూర్యాపేట, తుంగతుర్తిలో మాత్రం టికెట్ల పంచాయితీ తేలడం లేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో తమకే టికెట్ వస్తుందని ఆశావహులు ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. సూర్యాపేటలో దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి మధ్య తీవ్ర పోటీ ఉండగా, బీసీ కేటగిరీలో తనకే టికెట్ వస్తుందని తండు శ్రీనివాస్‌యాదవ్ ధీమాతో ఉన్నాడు. ఇక తుంగతుర్తిలో అద్దంకి దయాకర్, డాక్టర్ వడ్డెపల్లి రవి, పిడమర్తి రవితోపాటు జ్ఞాన సుందర్ టికెట్ కోసం ముమ్మర యత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు కూడా ఇక్కడి టికెట్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ రాని ఆశావహులు రెబల్‌గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

– సూర్యాపేట, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)

- సూర్యాపేటలో ఇద్దరు, తుంగతుర్తిలో ఐదుగురు పోటీకి ప్రయత్నాలు
- గల్లీ నుంచి ఢిల్లీ దాకా మంతనాలు
- టికెట్ రాకుంటే రెబలే అంటున్న ఆశావహులు
- రెండు నెలల ముందే బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన
- ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో బిజీ

వివరాలు 3లో..



తుంగతుర్తి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ దీపిక

## అభివృద్ధికి పట్టం కట్టండి

**తొమ్మిదేండ్లలో రూ.3వేల కోట్లకుపైగా పనులు**

**బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్**

వివరాలు 6లో...